

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 03 నవంబర్ 2024 పేజీలు : 04


# వైసిపి పాలనలో రోడ్లు ప్రజలకు నరకం చూపించాయి





మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, రోడ్లలో గుంతలు పూడ్చుతున్న మంత్రి

- ధర్మవరంలో గుంతలు పూడ్చే కార్యక్రమం ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, నవంబర్ 2 ప్రభాతవార్త**

ధర్మవరంలో గత కొన్ని రోజులుగా ఎటు చూసినా గుంతలు ఉండడంతో ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు కలగడంతోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ విషయాన్ని మంత్రికి ప్రజలు పలుమార్లు తెలియజేశారు. దీంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గుంతలు పూడే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మిషన్ పాట్ హోల్‌ఫ్రీ ఏపిఅనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులపై రెండు కోట్ల 90 లక్షలతో ఈ గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తప్పక చేపడుతామని మంత్రి హామీ ఇచ్చారు. ధర్మవరం పట్టణంలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని సిఎన్‌బి ఫంక్షన్ హాల్ వద్ద స్వయంగా మంత్రి ప్రారంభించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో రోడ్లు ప్రజలకు నరకాన్ని చూపించాయంటూ, ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.860 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే జనవరి నాటికి రాష్ట్రంలో ఏ రహదారిపైనా గుంతలు కనిపించకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, అధికారులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస్, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గుంతల రోడ్లకు మోక్షం వచ్చింది

**- గుంతలో ఏపికి రావాలంటే రోడ్లు చూసి భయపడే వారు - ఎమ్మెల్యే పరిటాల సునీత**



రోడ్డు పనులను చేయిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఎవరైనా ఏపికి రావాలంటే రోడ్డు చూసి భయపడేవారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మిషన్ పాత్ హోల్స్ (రోడ్లపై గుంతలు పూడ్చే) ఫ్రీ ఏపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కనగానపల్లి సమీపంలోని పండమేరు వంక వద్ద రోడ్డు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ ముఖ్య నాయకులు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు. కనగానపల్లి మ ండల కేంద్రం నుంచి తగరకుంటకు వెళ్లే రహదారిలో గుంతల్లో వెట్ మిక్స్ వేసి పూడ్చారు. ఒకటి రెండు రోజులు ట్రాఫిక్ తిరిగి అనంతరం వెట్‌మిక్స్ వేసిన ప్రాంతాల్లో తారు రోడ్డు వేస్తారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు బాగా ఇబ్బంది పడింది. గుంతల రోడ్ల వల్లనేనని అన్నారు. రోడ్లపై ఒక గంప మట్టి వేసి పూడ్చామని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుంతలు పడ్డ రోడ్లను మరమ్మత్తులు చేసేందుకు 860 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంకు 11రోడ్లకు 2 కోట్ల 84 లక్షల, 50వేలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ నేత అరెస్ట్

- దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా.. ఆపై అమ్మకాలు
- వైసీపీ నాయకుడు షామీర్ బాషా ఇంట్లో రెవెన్యూ పోలీసు అధికారుల సోదాలు
- భారీగా నకిలీ, ఒరిజినల్, పట్టాదారు పాసుపుస్తకాలు స్వాధీనం
- మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా ప్రధాన అనుచరుడు షామీర్ బాషా
- పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్న రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు



పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎమ్మెల్యే అనుచరుడు షామీర్ బాషా

**కదిరి, నవంబర్ 2 ప్రభాతవార్త**

పేదలకు కాసింత స్థలం ఇచ్చేందుకు దీర్ఘకాలికంగా ఆలోచించే అధికారులు.. ప్రభుత్వ భూములను ఎకరాలకు ఎకరాలుగా కబ్జాలు చేసి ఆపై పట్టాలుగా విభజించి, విచ్చల విడిగా అమ్మేస్తున్నా రెవెనూ ్య శాఖ అధికారులకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కదిరి చుట్టుపక్కల ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆక్రమించుకున్నారు. అమాయకపు ప్రజల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. కదిరి పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు షామీర్‌బాషా ప్రభుత్వ భూములను క బ్జా చేసి పట్టాలను పెద్ద ఎత్తున ఇతరులకు అమ్మేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత షామీర్ బాషాపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారుల్లో కదలిక వచ్చింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే అత్తారు ఛాంద్‌బాషా ప్రధాన అనుచరుడు షామీర్ బాషా ఇంటోల రెవెన్యూ, పోలీసు అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నకిలీ, ఒరిజినల్ పట్టాలు,పట్టాదారు పాసుపుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. షామీర్ బాషాను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే ఆ నాయకునిపై కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నారు. ఇది లా ఉండగా వైసీపీ నాయకుడు అక్రమాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. బైపాస్ రోడ్డు, ఆర్డిఓ కార్యాలయం, కుటాగుల, జగనన్న కాలనీల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. ఒక్కొక్క పట్టాను 3 నుంచి ఐదు లక్షల వరకు అమ్మినట్లు తెలుస్తోంది. వైసీపీ నాయకునికి కీలక నేతలు అండదండలు ఉండటంతో ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులను స్వాధీనం చేసుకుని విచారణ చేపడుతున్నారు.

**.రెవెన్యూ అధికారుల ప్రమేయం :**

వైసీపీ నాయకుని ఆగడాలు, అవినీతి అక్రమాలకు కొంత మంది రెవెన్యూ సిబ ్బంది ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. వారికి కూడా వైసీపీ నాయకుడు పెద్ద ఎత్తున ముడుపులు అందజేసినట్లు విశ్వసనీయ సమాచారం. పూర్తిస్థాయిలో రెవెన్యూ ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపడుతుండటంతో కింది స్థాయి సిబ్బందిలో గుబులు మొదలైంది. వారి అవినీతి ఎక్కడ బయట పడుతుందేమోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే కీలకమైన నేతలను కలిసి రెవెన్యూ అధికారులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు.అప్పటి అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గామని, మమ్మల్ని మీరే కాపాడాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఏ సమయంలో ఏ అధికారిపై చర్యలు ఉంటాయోనని రెవెన్యూ వర్గాల్లో సర్వత్రా టెన్షన్ మొదలైంది.

**మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా హస్తం..?**

సుదీర్ఘకాలం పాటు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అ త్తారు చాంద్‌బాషా ప్రధాన అనుచరుడిగా చలామని అవుతున్న షామీర్ బాషా కబ్జాలు, అవినీతి అక్రమాలకు పాల్పడటానికి మాజీ ఎమ్మెల్యే అత్తారు ఛాంద్‌బాష్యా హస్తం ఉన్నట్లు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో వైసీపీ నేతల బాగోత్తాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఆ పార్టీ నాయకులు చేసిన అక్రమాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. కొంతమంది పరారీ కాగ, మరికొంత మంది నాయకులు వారు చేసిన అక్రమాలు ఏ సమయంలో బయట పడతాయో అన్న టెన్షన్ వాతావరణం వారిలో మొదలైంది. ఏది ఏమైనప్పటికీ వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కార్మికులకు నాణ్యమైన చికిత్స అందిస్తున్నాం

**- ఎలాంటి ఆందోళన వద్దు - తప్పులు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



బాధితుల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**శింగనమల, నవంబర్ 2 ప్రభాతవార్త**

సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమాదం జరిగి అస్వస్థతకు గురైన బాధిత కార్మికులకు కిమ్స్ సవేరా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పరామర్శించి బాధితులకు ఉత్తమ చికిత్స అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్ద ఉన్న సప్తగిరి క్యాంపర్‌లో ప్రమాదానికి గురైన కార్మికులు నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మినారాయణ, తారయ్య, హరినాథ్‌బాబులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలాంటి భయం అవసరం లేదని, చికిత్స గురించి ఆందోళన వద్దని,యాజమాన్యం ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరిస్తామని చికిత్స పూర్తి అయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉ ండాలని, ఖర్చు గురించి ఎలాంటి ఆందోళన చేయవద్దని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి కార్మికులకు నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని వారికి తెలియజేశారు. బాధితులకు ఏ అవయం నష్టపోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిరంతరం వైద్యులు వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నామని, ఏదైనా సమస్య ఉంటే శింగనమల తహశీల్దారుకు ఫోన్ చేస్తే తహశీల్దారు పరిష్కరిస్తారన్నారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 9 గంటలకు 12 అడుగులో ఉన్న ఒక రియాక్టర్‌లో వెల్లింగ్ చేసేందుకు ఇద్దరు కిందికి దిగారని, వారు వెనక్కి రాలేదని, తనిఖీ చేసేందుకు మరల ఇద్దరు కిందికి వెళ్లారని, మరల ఇద్దరు కిందికి దిగారని, మొత్తం ఆరు మంది వెళ్లి తిరిగి రాకపోవడంతో 9:45 గంటలకు చివరిగా వెళ్లిన అతను చూసి వారిని బయటకు తీసుకురాగా అందులో ఇద్దరు అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఒకరిద్దరు వెళ్లిపోయారని తర్వాత వారికి ఊపిరి తిత్తుల సమస్య వచ్చిందని రిపోర్టు చేయడం జరిగిందన్నారు. వెంటనే యాజమాన్యం వారు 10:15 గంటలకు అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆరు మందిలో ఒకరిని మధ్యాహ్నం డిశ్చార్జ్ చేశారని, నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మినారాయణ, సారయ్య, హరినాథ్‌బాబులు ఐదుమంది ప్రస్తుతం సవేరాలోనే చికిత్స పొందుతున్నారని తెలిపారు. అందులో ఇద్దరు ఐసియులో ఉంటే మరో ముగ్గురిని సాధారణ వార్డుకి మార్చడం జరిగిందన్నారు. ప్రాథమికంగా వెల్డింగ్ చేయడం వల్ల పొగ కంటైనర్‌లో చేరుకుని దానిని వారు పీల్చుకోవడం వల్ల కార్బన్‌మోనాక్సైడ్ పాయిజన్ లేదా ఇన్హలేషనల్ పాయిజన్ అని డాక్టర్లు చికిత్స అందిస్తున్నారన్నారు. బాధితులు ఐదుగురిని పరామర్శించడం జరిగిందని, బాధిత కుటుంబ సభ్యులతో సైతం మాట్లాడటం జరిగిందన్నారు. ప్రస్తుతానికి ఎవరికీ కూడా ప్రాణహాని లేదని సాధారణ వార్డులో ఉన్న ముగ్గురిని పరిశీలనలో పెట్టి తర్వాత డిశ్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు సప్తగిరి క్యాంపర్‌ను పరిశీలించి నివేదికను అందిస్తారని, అనంతరం అందులోని లోటుపాట్లను బట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ వసంతబాబు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డా.సుజాత, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దారు బ్రహ్మయ్య, హరికుమార్, పరిశ్రమల శాఖ డిఎం శ్రీధర్ పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**- హైదరాబాద్‌లోని టివి-5 కార్యాలయానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి**



టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న కార్యకలాపాలల్లో విమ ర్శలకు తావు లేకుండా, వివాదాలను రూపు మాపే విధంగా నూతన పాలక మండలి పని చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలి పారు. టిటిడి నూతన చైర్మన్ బిఆర్.నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభా కాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని టివి-5 కార్యాలయానికి వెళ్లి బి.ఆర్. నాయు డుని కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలు మీద ఇరువురు చర్చించు కున్నారు. చాలా రోజుల తర్వాత టిటిడి ఒక మంచి వ్యక్తి చేతుల్లోకి వెళ్లిందని దగ్గుపాటి వ్యాఖ్యానించారు. ఇప్పటికే లడ్డూ కల్తీతోపాటు ఇతర అనేక వివాదాలు టిటిడిని చుట్టుముట్టాయని, వీటన్నింటికీ త్వరలోనే ఫుల్‌స్టాప్ పడుతుందన్నారు. బిఆర్ లాంటి ఉన్నతమైన వ్యక్తికి చైర్మన్ పదవి రావడ ంపై హర్షం వ్యక్తమ వుతోందన్నారు. మరోవైపు టిటిడి పాలక మం డలి సభ్యుడిగా నియమించబడిన ఎం ఎస్.రాజును కూడా ఎమ్మెల్యే దగ్గు పా టి కలిశారు. నాకు సన్నిహితుడిగా ఉన్న రాజుకు ఈ పదవి రావడం సంతో షంగా ఉందన్నారు. టిటిడికి ఉ న్న గౌర వాన్ని పెంచే విధంగా, భక్తుల ఇబ్బం దులు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకో వాలని రాజును ఎమ్మెల్యే దగ్గుపాటి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, టిడిపి నాయ కులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొందరి ఇళ్లలోనే 'దీపం' వెలుగులు..!

- జిల్లాలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలెండర్లు పొందేందుకు 1,85,246 మందికి మాత్రమే అర్హత
- మొత్తం గ్యాస్ కనెక్షన్లు 7,79,131, బియ్యం రేషన్ కార్డులు కల్గిన లబ్దిదారుల సంఖ్య 4,82,664
- దీపం గ్యాస్ కనెక్షన్లు 2,14,970 ఉంటే 1,85,246 మందిని మాత్రమే అర్హులుగా గుర్తింపు
- అర్హత ఉన్నా లబ్దిదారులుగా గుర్తించపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు




**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు దీపావళి కానుకగా అమలు చేస్తున్న దీపం-2 ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల అందించే పథకం అర్హుల ఎంపిక సక్రమంగా జరుగకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం రేషన్ కార్డు కల్గివున్న ఆధార్‌కార్డును బ్యాంక్ లింక్ చేసుకొని ఇతరత్రా పథకాలతో అనుసంధానం చేసుకున్న వారందరూ ఈ పథకం ద్వారా ఉచిత సిలెండర్లు పొందడానికి అర్హులని చెబుతుండగా అర్హత ఉన్నా తమను అర్హులుగా గుర్తించలేదని అనేకమంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఆధారాలు సేకరించి అర్హులుగా గుర్తించాలి కాని పైనుంచి వచ్చిన జాబితా మేరకు అర్హులను గుర్తిస్తుండటంపై మండిపడుతున్నారు. ఇదేమని టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఎప్పుడు ఫోన్ చేసినా బిజీగా వస్తోందని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే...

అనంతపురం జిల్లాలో మొత్తం 7,79,131 గ్యాస్ కనెక్షన్లు ఉండగా అందులో తెల్లరేషన్‌కార్డులు కల్గిన సాధారణ గ్యాస్ వినియోగదారుల సంఖ్య 4,82,664 ఉంది. దీపం గ్యాస్ కనెక్షన్లు 2,14,970 ఉండగా దీపం-2 ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లకు 1,85,246 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించారు. జిల్లాలో ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు 30,355, సీఎస్ఆర్ కనెక్షన్లు 37,257, కమర్షియల్ గ్యాస్ కనెక్షన్లు 13,885 ఉన్నాయి. ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 3 గ్యాస్ సిలెండర్లను అందిస్తే ఏడాదికి దాదాపు 3వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చని ఎంతో ఆశగా ఎదురుచూసిన అనేకమంది లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు. తాము బియ్యం కార్డు లబ్దిదారులైనా ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం బుక్ చేసుకుంటే దీపం-2 పథకం కింద అర్హత పొందారని సీయం సందేశంతో కూడిన మెసేజ్ రావడంలేనది వాపోతున్నారు. ఇదేమని అధికారులను అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫిర్యాదు చేసుకోండని చెబుతున్నారని ఆ నంబర్‌కు ఎప్పుడు ఫోన్ చేసినా బిజీ వస్తోందని ఏం చేయాలో అర్థంకాని పరిస్థితులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసినా ఎప్పుడు విచారణ చేసి తమకు ఎప్పుడు అర్హులుగా గుర్తిస్తారో కూడా స్పష్టత లేకుండా పోయిందని వాపోతున్నారు. మోదటి సిలెండర్ బుకింగ్‌కు వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు సమయం ఉందని అధికారులు చెబుతున్నారని అయితే ఆలోపు మా అర్హతలను పరిగణిలోకి తీసుకొని తమను అర్హులుగా గుర్తించాలని బియ్యం రేషన్‌కార్డు కల్గిన లబ్దిదారులు కోరుతున్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**-ప్రమాదంలో మరో ఇద్దరు యువకులకు తీవ్ర గ్రాయాలు -నిలిపి ఉంచిన పెళ్లి బృందం ట్రాక్టర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం**



మృతి చెందిన యువకుడు మీనుగ అంజి



తీవ్రంగా గాయపడిన నరసింహులు



తీవ్రంగా గాయపడిన సాయితేజ్

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ పట్టణానికి చెందిన మీనుగ అంజి (19) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ప్రమాదంలో పట్టణానికే చెందిన మరో ఇద్దరు యువకులు నరసింహులు, సాయితేజ్ తీవ్రంగా గాయపడ్డారు. పెళ్లి బృందమున్న ట్రాక్టర్‌ను నిలిపి ఉంచగా వెనుక వైపునుంచి ద్విచక్రవాహనంతో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

పట్టణానికి చెందిన ముగ్గురు స్నేహితులు అంజి, నరసింహులు, సాయితేజ్ రాత్రి ది ్వచక్రవాహనంలో చిన్నముష్టూరు బయలు దేరారు. ఈక్రమంలోనే పట్టణ శివారు వెంకటేశ్వర గ్రానేట్స్ సమీపంలోని అనంతపురం-బళ్లారి జాతీయ రహదారిలో నిలిపి ఉంచి పెళ్లి బృందం ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనం వెనుక వైపు నుంచి బలంగా ఢీకొనడంతో అంజికు తీవ్ర గాయాలుకాగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. నరసింహులు, సాయితేజ్‌లకు తీవ్ర గాయాలుకాగా వారిని 108లో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుతా ్వసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ కర్నాటక రాష్ట్రం మోకా నుండి పెళ్లి బృందంతో మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళానికి వెళుతోంది. అంజి మృతదేహంవద్ద అతని తల్లిదండ్రులు కేశవరాజు, మహేశ్వరి, సోదరి, ఇతర కుటుంబ సభ్యులు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. మృతుడు అంజి తండ్రి కేశవరాజు హమాలీగా జీవనం సాగిస్తుండగా అంజి కూడా తండ్రికు చేదోడు వాదోడుగా ఉంటూ అదే వృత్తిలో ఉన్నట్లు తెలియవచ్చింది. ఘటనా స్థలాన్ని యుపీఎస్ సీఐ సురేష్‌బాబు సిబ్బంది పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.

## అలరించిన ఇస్కాన్ ప్రదర్శనలు





హాజరైన పట్టణ ప్రజలు

**హిందూపురం, నవంబర్ 2 ప్రభాతవార్త**

అంతర్జాతీయ శ్రీకృష్ణ సంస్థ (ఇస్కాన్) హిందూపురం విభాగం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణమాధవదాస్‌ప్రభు ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను కట్టి పడవేసింది. దీపావళి సందర్భంగా స్థానిక ఇస్కాన్ ప్రతినిధులు విశేష కృషితో ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పామిశెట్టి శేఖర్, నామా రవి, బిజెపి కె.వి చలపతి, జెపికె రాము, చారుకీర్తి, సురుపు రామాంజనేయులు, ప్రసన్న, కౌన్సిలర్ జయప్ప, డిసి రఘు, మంచాల మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకి సేవా





ప్రత్యేక అలంకరణలో శ్రీవారు, ప్రాకారోత్సవం దృశ్యం

**హిందూపురం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

కార్తీకమాసం ఆరంభం సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీపేటా వెంకట రమణస్వామి ఆలయంలో పెద్దఎత్తున పూజా కైంకర్యాలు నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్టుకు విశేష పుష్పాలంకరణ చేశారు. తదుపరి ఆలయం చుట్టూ నిర్వహించిన ప్రాకారోత్సవంలో భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు భగీరథి నవీన్ పాల్గొన్నారు.

## గుంతలమయమైన కంచిసముద్రం రహదారి





గుంతలమయమైన కంచిసముద్రం రహదారి

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని కంచిసముద్రం రహదారి గుంతలమయమై ప్రమాదాలకు నెలవుగా మారింది. ఈ రహదారిపై ప్రతి రోజు వందలాది వాహనాలు వెళుతుం టాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కంచిసముద్రం రహదారి గుంతలమయమై వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయనాయకులకు విన్న వించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. వర్షం వస్తే ఎక్కడ గుం తలు వున్నాయో వాహనచోదకులకు తెలియకపోతుండడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కర్నాటక ప్రాంతానికి వెళ్లేందుకు కంచిసముద్రం, మైదు గోళం, సిరివరం, మానేపల్లి వెళ్లేందుకు కూడా ఈ రహదారి వెంటే పలు వాహ నాలు తిరుగుతుంటాయి. దీనికి తోడు భారీ వాహనాలు ఈ రహదారిపై వెళు తుండడంతో గుంతలమయంగా మారడంతో వాహనచోదకులు పలుమార్లు ప్రమా దాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల్లో పలువురు మృతి చెందిన దాఖలాలు కూడా లేకపోలేదు. పలు పర్యాయాలు కంచిసముద్రం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టినా రహదారి మాత్రం బాగు పడలేదు. ఈ రహదారి కొత్తది కావడంతో వాహనచోదకులు పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి కంచిసముద్రం రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు పేర్కొంటున్నారు.

## పచ్చా అశోక్ ఆపన్న హస్తం

**గోరంట్ల, నవంబర్ 2 ప్రభాతవార్త**



మిత్రున్ని పరామర్శిస్తున్న పచ్చ అశోక్

తన మిత్రుడు అనారోగ్యానికి గురై చికిత్సలు చేయించుకుని ఇంటికి చేరిన నేపథ్యంలో తమ స్నేహితునికి నేనున్నానంటూ చాటుకుంటూ ఆర్థిక సాయం అందించి అండగా నిలిచాడు తెలుగుదేశం పార్టీ నేత పచ్చ అశోక్. గోరంట్ల మండలం కమ్మ వారిపల్లి పంచాయతీ యరయ్యగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తన మిత్రుడైన గొల్ల శ్రీరాములు గత ఆరు నెలల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని తన స్వగృహానికి వచ్చాడని తెలుసుకుని వెళ్లి అన్ని రకాలుగా అండగా వుంటామని, తాత్కాలిక ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి మంత్రి సవితమ్మ దృష్టికి కూడా తీసుకెళతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పచ్చా అశోక్‌తో పాటు గుమ్మయ్యగారిపల్లి హరి, వృషభ, యరయ్యగారిపల్లి నేసే జయరాం, కురుబ సురేష్, నేసే గంగాధర్, గొల్ల నారాయణస్వామి పాల్గొన్నారు.

## బెంగుళూరులో చికిత్స పొందుతున్న వ్యక్తికి పెన్షన్ పంపిణీ

**అగళి, నవంబర్ 2 ప్రభాతవార్త**



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఉద్యోగి

మండల కేంద్రమైన అగళి మారెమ్మదేవత పూజారి నాగరాజు ఆచారి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరగడంతో బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పడకపై ఉన్నారు. సదరు వ్యక్తికి పెన్షన్ డబ్బులు అవసరం ఉండటంతో సదరు విషయాన్ని జడ్పిటిసి ఉమేష్ దృష్టికి తీసుకుపోగా పెన్షన్ పంపిణీకి అయ్యే రవాణా ఖర్చులను జడ్పిటిసి హరినాథ్ అనే వ్యక్తికి అందించారు. 1200 రూపాయలను ఖర్చులకు ఇవ్వగా బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజుకు రంగనాథ్‌తోపాటు సచివాలయ ఉద్యోగి స్వచ్ఛందంగావెళ్లి వేలి ముద్రలు తీసుకుని 4వేల పెన్షన్‌ను అందించారు. ఇందుకు కార్యదర్శి రంగనాథ్ సహకారం కూడా అందింది. నాగరాజుఆచారికి డబ్బులు అవసరం ఉన్నందున అగళి నుంచి సుదూర ప్రాంతంలో ఉన్న బెంగుళూరు ఆసుపత్రికి వచ్చి పెన్షన్ అందించడం హర్షదాయకం.

## సంక్రాంతి పండుగ నాటికి గుంతలరహిత రోడ్లు

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గుంతలను మూసివేసే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

గత వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వాహణను పూర్తిగా గాలికి వదిలేసిం దని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని ఎంపిడిఓ క్వార్టర్స్ సమీపంలోని మధుగిరి రోడ్డులో ధ్వంసమైన రహదారులను తారు వేసి గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ధ్వంసమైన రహదారులపైనే గత అయిదేళ్లుగా ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, ప్రయాణాలు సాగిస్తూ ప్రజలు నరకం అనుభవించారన్నారు. ఎందరో ప్రాణాలు సైతం పోగొట్టుకోగా, పలు కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు ఎన్డీయే ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రానున్న సంక్రాంతి పండుగ నాటికి గుంతల్లేని రహదారులుగా తీర్చిదిద్దడంతోపాటు నియోజక వర్గంలో ఉన్నటువంటి గ్రామాలకు బిటి రోడ్లు, సిసిరోడ్లను వేసే విధంగా అభివృద్ధివైపు నడుస్తామన్నారు. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ (మిషన్ పాట్‌హోల్ ఫ్రీ ఏపి)గా నామకరణం చేశారన్నారు. పనులు చేపట్టడానికి ఇప్పటికే టెండర్లు పిలిచి గుత్తేదారులను ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్, బలరాం, రమేష్, వైస్ ఛైర్మన్ వెంకట లక్ష్మమ్మ, కన్వీనర్ దాసిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నాగరాజు, నరేష్ కన్నా, రఘురాం, మాజీ కౌన్సిలర్లు, నాగరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, బాబు, గంగాధర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం సమస్యను పరిష్కరించండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పురాతన చరిత్ర కలిగిన శ్రీప్రసన్న లక్ష్మీవెంకటేశ్వం స్వామి దేవాలయం గత 150 సంవత్సరాల నుండి ఆర్యవైశ్య సంఘం వారిచే పూజ కైంకర్యాలు జరుగుతున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎస్‌కె చంద్రశేఖర్, ఎంబి అశోక్‌కుమార్, రాము, విజయ్, శ్రీధర్, చలపతి, వినూత్, తదితరులు స్థానిక తహశీల్దార్ మారుతిప్రసాద్‌కు శనివారం వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం అర్చకుడు, దేవాల యం సంఘం చెప్పిన విధంగా కాకుండా తనకు నచ్చినట్లు ప్రవర్తిస్తూ భక్తులకు ఇబ్బంది కలిగించడంతో పాటు ప్రత్యేక పూజల కోసం సంఘం సభ్యులు వెళితే పూజల చేయకుండా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అర్చకుడు పేర్కొం టున్నట్లు వారు తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో శ్రీప్రసన్న లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం లేకున్నా కూడా కేవలం ఆలయ అర్చకునికి దూపదీపనైవేద్యం కోసం ఆలయ అర్చకునిగా పనిచేస్తూ దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వంన మంజూరు చేసిందని దీన్ని అసరాగా చేసుకుని దేవాలయం తన స్వాధీనంలో వున్నట్లు ఆయన చెబుతున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం తీర్మానం మేరకు దేవాలయాన్ని స్వాధీనం చేసుకున్నామని మాకు న్యాయం చేయాలని తహశీల్దార్‌ను కోరారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ మా శాఖ పరిధిలో దేవాలయం భూములు ఇతర సమస్యలు వుంటే పరిష్కారానికి కృషి చేస్తానని ఒకవేళ దేవాదాయశాఖ పరిధిలో వస్తే ఆశాఖ అధికారులకు సమాచారం అందించి తగు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

## వైకాపా నాయకునికి నవీన్‌నిశ్చల్ ఆర్థిక సాయం

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందచేస్తున్న నవీన్‌నిశ్చల్

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బోయ వెంకట రమణప్ప కుమార్తె వివాహానికి ఏపి ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్‌నిశ్చల్ 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటరమణప్ప వైకాపాలో సీనియర్ నాయకునిగా వున్నారన్నారు. అతని ఇంటి జరుగుతున్న శుభకార్యానికి తనవంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సాయం అంద చేయ డం జరిగిందన్నారు. పలు శుభకార్యాలతో పాటు ఆలయాల పునర్ నిర్మా ణాలకు తన వంతు ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు నవీన్ పేర్కొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందచేస్తాం

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త**



శ్యాంప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్యాయలంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి లేపాక్షి పాతూరుకు చెందిన జి.శ్యాంప్రసాద్‌రెడ్డి తన వంతుగా 25 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు. నిర్మాణం పూర్తయ్యే దశలో తనవంతు సామాగ్రి అంద చేస్తామని తెలియ చేశారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు హై స్కూల్ విద్యార్థులు

**కనగానపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్.శ్రీనాథ్ 10వ తరగతి విద్యార్థినిలు ఎం.అర్చన, పి.రిపిత మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని హెచ్ఎం అబ్బాస్, పిడి రమేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు విశాఖ జిల్లా అనకాపల్లిలో నిర్వహించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు గిరక నాగన్న, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



విద్యార్థులతో పిడి రమేష్

## ఈ నెల 4న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 02, ప్రభాతవార్త**

ఈ నెల 4వ తేదిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ఎ.సత్యప్రసాద్ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లో జిరిగే జిల్లా అభివృద్ధి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. గత ఐదు నెలల్లో జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి పర్యాటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమలో డిఆర్ఓ విజయసారథి.పుట్టపర్తి ఆర్‌డిఓ సువర్ణ, సిపిఓ విజయ్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిపర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం చారు. ఇన్‌చార్జ్‌మంత్రిగా తొలిసారి జిల్లాకు విచ్చేస్తున్నందున మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అప్పగించిన పనులను సకాలంలో పూర్తిచేసి, సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, సంక్షేమశాఖలు పంచాయతీ,మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి ప్రగతినివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హచ్ఎన్ఎస్ఎస్ హెల్ఎలెసి త్రాగునీటి సమస్యలు, పల్లె పండుగ,విశ్వకర్మ, ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్, డ్రిప్ ఇరిగేషన్,పొలం పిలుస్తోంది, ఎన్‌టిఆర్ హౌసింగ్, పట్టు పరిశ్రమ మొదలైనకార్యక్రమాలపై నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గత ఆగస్టు నెలలో జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు, వాటిఅమలుకు సంబంధించి వివిధ శాఖల హెచ్ఓడిలందరూ నివేదికలతో సిద్ధంగా ఉండాలన్నారు.

**హాజరుకానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు**

ఈ నెల 4న కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా అభివృద్ధి సమావేశానికి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె.పార్థసారథి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

**ధర్మవరం రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త**



ఎంపికైన క్రీడాకారులు

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది నుంచి 16వ తేది వరకు చెన్నైలో జరగనున్న 14వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడా కారులు హరీష్, వెంకటేష్‌నాయక్, రాజేష్ ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బంధనాథం సూర్య ప్రకాష్ తెలియజేశారు. జూన్ నెలలో ధర్మవరంలో జరిగిన 14వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుష/ల టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగింది. అందులో ప్రతిభ కనబర్చిన ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. అలాగే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టుకు కోచ్‌గా శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాకార సంస్థ హాకీ కోచ్ ధర్మవరంకు చెందిన ఎస్.హస్సేన్ వ్యవహరించనున్నారు. ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ, బంధనాథం, సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు, బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బివి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఉడుముల రామచంద్ర, గౌరిప్రసాద్, మహ్మద్ అప్లాం, ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రెటరీ అరవింద్‌గౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, సీనియర్ క్రీడాకారులు ఊకా రాఘవేంద్ర, అమునుద్దీన్; కిరణ్ అభినందనలు తెలియజేశారు.

## స్విమ్మింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థినులు

**కనగానపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**



విద్యార్థినులతో ప్రిన్సిపాల్ రవికిరణ్

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థునులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. పదవ తరగతి చదువుతున్న రేఖ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుక ఈ నెల ఐదవ తేది నుంచి 7వ తేది వరకు జరిగే పల్నాడు జిల్లా నరసరావుపేటలో రాష్ట్రస్థాయి అండర్ 19 స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొననున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థినులను పిఈటి మాధవరాజు, ఉపాధ్యాయులు కె.ఆంజినేయులు, బాబ్జాన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని ఫలారం గ్రామంలో గుడిబండ కెనరా బ్యాంక్ సిబ్బంది తమ ఖాతాదారులకు జాగరూకత అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పుల్లయ్య, ఫీల్డ్ ఆఫీసర్ సాయిసిద్దార్థ్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతుండటంతో ఖాతాదారులు, మహిళా సంఘాల సభ్యులు మొబైల్ వాడకంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు వారు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలని, బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. యానిమేటర్ నరసింహమూర్తి, బ్యాంకు సిబ్బంది న ఆయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల వేలం పాట వాయిదా

**గుడిబండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని చెరువులో చేపల పెంపకానికి శనివారం నిర్వహించిన వేలంపాటలో తగినంత స్పందన లేకపోవడంతో వేలం పాటను వాయిదా వేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ.. వేలంపాటను వాయిదా వేశామని మళ్లీ ఈ నెల 5వ తేది మంగళవారం సర్పంచు కరుణాకర్‌గౌడ్, ఈఓఆర్డి నాగరాజునాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నామని వేలంపాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు దరావత్తు చెల్లించాలని అలాగే పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మహిళల జోలికి వస్తే కటకటాలే

-వివాహిత హత్య కేసుల్లో 48 గంటల్లోపే నిందితుడి అరెస్ట్ : జిల్లాఎస్‌పి వి.రత్న





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 2,ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగామహిళలపై ఎలాంటివేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడినా కటకటాల్లోకి పంపిస్తామని జిల్లా ఎస్‌పి వి.రత్న హెచ్చరించారు. శనివారం సాయంత్రి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడుతూ, అక్టోబర్ 31వతేదిన రాత్రి ఓడి చెరువు మండలం కొండకమర్ల గ్రామంలో వివాహితనుగొంతునులిమి హత్య చేసిన నిందితుడు ఇర్ఫాన్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ నెల 1వ తేదిన హతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేవామన్నారు. ఈ నేపథ్యంలోపుట్టపర్తి డిఎస్‌పి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోనల్లమాడ సిఐ నరేంద్రరెడ్డి, ఓడిచెరువు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. కొన్నాళ్ళుగా వివాహితను శారీరకంగా లోబరుచుకోవడానికి ఇర్ఫాన్‌అనేక రకాలుగా వేధింపులకు గురి చేశాడని, మూడు రోజుల క్రితం నిందితుడు వివాహిత ఇంటికి వెళ్ళి ఆమెతో తీవ్ర స్థాయిలో గొడవపడ్డాడన్నారు. ఆమె సెల్‌ఫోన్ లాక్కునే ప్రయత్నంలో ఇరువురి మధ్య పెనుగులాట జరిగిందని, ఈ క్రమంలోఇర్ఫాన్ వివాహితమెడపై బలంగా నులమడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. పరారీలో ఉన్న ఇర్ఫాన్‌ను 48 గంటల్లోపే అరెస్ట్ చేసిన పోలీసులను ఎస్‌పి అభినందించారు. జిల్లాలో మహిళలు,బాలికలపై వేధింపులను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి వివరించారు. విలేకరుల సమావేశంలో ఎఎస్‌పి ఆర్లశ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్‌పి విజయ్‌కుమార్, నల్లమాడ సిఐ నరేంద్రరెడ్డి, ఓడిచెరువు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## సరిహద్దు పోలీస్ స్టేషన్‌లలో నేరాలను అరికట్టండి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి**



జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

జిల్లా సరిహద్దు పోలీస్ స్టేషన్‌ల నందు అన్నిరకాల నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి వి.రత్న సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్‌పి ఛాంబర్ నందు బోర్డర్ పోలీస్ స్టేషన్‌ల సిఐలు, ఎస్ఐలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి నేరాలు నమోదు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిపనితీరు, స్టేషన్లలో అవసరమైన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బార్డర్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక నిఘాపెట్టాలన్నారు. ప్రధానంగా జూదం,గంజాయి, అక్రమ లిక్కర్ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సర్కిళ్ళ పరిధిలో ఫ్యాక్షన్‌గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలసు కోవాలని, మహిళా పోలీసులు తరచూ గ్రామాలను సందర్శించి నేరాల జోలికి వెళ్ళకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో స్పెషల్ బ్రాంచ్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బిసిఐ శ్రీనివాసులు, సోషల్ మీడియా విభాగం సిఐ తిమ్మారెడ్డి,ఆర్ఐ వలి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి నిధులు ఎవరు తీసుకున్నారు.. కట్టేదెవరు : ఎంపిపి ప్రశ్న

- పుస్తకాలు.. మినిట్స్ బుక్స్ గల్లంతు
- సర్వ సభ్య సమావేశానికి ఇలా వస్తారు.. అలవా వెళ్తారు..
- సిఎఫ్ నిధులు ఏమవుతున్నాయ్.. ఎంపిపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి, అధికారులు

**అగళి, నవంబర్ 2 ప్రభాతవార్త**

శనివారం అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రేణుకా కామరాజు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. మూడు నెలలకోసారి మండలంలోని సమస్యలపై సీరియస్‌గా చర్చించాల్సిన సమావేశం ఆదరాబాదరాగా వచ్చిన వారు వచ్చినట్లు పోయిన వారు పోతున్నట్లు ఆ సమావేశానికి సీరియస్‌నెస్ లేదని సభ్యులు అన్నారు. కోడిపల్లి పంచాయితీలో శ్రీనిధి నిధులు ఎవరు తీసుకున్నారో వాటిని తిరిగి చెల్లించే వారు ఎవరు, దీనిపై అజమాయిషీ చేస్తున్నారా అని ఎంపిపి రేణుకా కామరాజు సర్వ సభ్య సమావేశంలో ఏపిఎం సురేష్‌న్ సూటిగా ప్రశ్నించగా అందుకు స్పందించిన ఏపిఎం గతంలో ఈ స్త్రీ నిధి కింద డబ్బులు తీసుకున్నారని 4.60 లక్షలకు 1.70 లక్షలు రికవరీ చేయవచ్చని వీటికి సంబంధించిన పుస్తకాలు కానరావడం లేదని గల్లంతయ్యాయని, ఏపిఎం సమావేశంలో తెలిపారు. అదే విధంగా డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు ప్రారంభమైనప్పుడు దాదాపు 90 లక్షలతో సిఎఫ్ నిధులను మండాలనికి కేటాయించారని, అవి ఒకటికి రెండింతలు కావాలి, ఇప్పుడు ఎన్ని నిధులు ఉన్నాయని ఎంపిపి ప్రశ్నించగా ఇప్పుడు 53 లక్షలు ఉన్నాయని ఏపిఎం సమావేశంలో తెలిపారు. గతంలో జరిగిన తప్పొప్పులకు తమకు సంబంధం లేదని ప్రస్తుతం ఏమి జరుగుతోంద దానికి సమాధానం చెబుతామన్నారు. ఏపిఓ శివన్న మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికిగాను 9 కోట్లతో ఉపాధిపనులు చేస్తున్నామని, 2025-26కి గాను 10కోట్లకు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలిపారు. సర్పంచు ముద్దరాజు మాట్లాడుతూ.. ట్రాన్స్‌కో ఏఈ కొన్ని నెలలుగా లేరని వందలాది మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురు చూస్తున్నారని, వీటిని పరిష్కరించాలని వారు కోరారు. ఉల్లికెర సర్పంచు రామకృష్ణప్ప మాట్లాడుతూ.. తాండా స్కూల్ వర్షం వస్తే కారుతుందని దానిని మ రమ్మత్తు చేయాలని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడుకు తెలిపారు. అగళి మండలంలో బొమ్మసనపల్లి, కంబదపల్లి, అల్లికెర స్కూల్ భవనాలు అధ్వానంగా ఉన్నాయని, వర్షాలు వస్తే పాఠాలు భోధించలేని పరిస్థితి ఉందని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మరమ్మత్తు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంఈఓ తెలిపారు. హౌస్ ఏఈ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో నిర్మించిన ఇళ్లను వెరిఫికేషన్ చేశామని, 573 మంది ఇళ్లకు బిల్లులు తీసుకోవడానికి లబ్దిదారులను అర్హులుగా నిర్ణయించామన్నారు. 2021-22 సంవత్సరంలో ప్రధానమంత్రి ఆవాజ్ కింద నిర్మించిన ఇళ్లకు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమా చేశామన్నారు. మార్చి నెల నుంచి అర్హులైన వారికి కొత్త ఇల్లు నిర్మిస్తామన్నారు. బడి తోట కింద అల్లికెర,కెజిబివి ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. అపార్ కింద ఆధార్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ప్రధానమంత్రి ప్రైమరీ రైజింగ్ కింద పాఠశాలలను ఎంపిక చేసినట్లు అందులో ఆదర్శ పాఠశాల ఉందని, కోట్లాది రూపాయలు బడ్జెట్ ఈ పథకం కింద వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదవేంద్ర, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి ఉమేష్‌తోపాటు ఏఓ శేఖర్‌నాయక్, ఆ శాఖల అధికారులు హాజరయ్యారు. పంచాయితీ రాజ్ ఫారెస్ట్ ఫైర్ పోలీస్ రవాణా ఎలక్ట్రికల్ షాక్‌కు సంబంధించిన ఉద్యోగులు సమావేశానికి గైర్హాజరయ్యారు. సర్పంచు నరసింహమూర్తి, లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఎంపిటిసి రంగమ్మ, ముద్దరాజు, డా.శివానంద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, కార్యదర్శి రంగనాథ్, అబిజిత్, మండల ఉపాధ్యక్షులు ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**- 15న జిల్లా ఎన్నికలు ఎపిడబ్ల్యూజెయు మహా సభ - ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఎపియుడబ్ల్యూజెయు**
**- జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలి - ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి**


ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి సన్మానిస్తున్న దృశ్యం


ఎన్నికైన సభ్యులతో మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం కల్చరల్, నవంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఎపిడబ్ల్యూజెయు పని చేస్తుందని జర్నలిస్టులు అందరూ ఐక్య మత్యంతో ముందుకు కదలి మన సమస్యలు సాధించుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అనంతపురం జిల్లా శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిసస్ట్ రవి ఆంధ్ర ప్రభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామ లిం గారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వెంకటేష్, లోక్ రాజ్, హనుమంత్‌రెడ్డి, రాజు, విజయరాజు, జానీ, షాకీర్, రమేష్, మల్లి కార్జున, మధుసూధన్‌రెడ్డి, కేశవ, త్యాగరాజు, ప్రకాష్, హరికృష్ణ ఇతర అన్ని పత్రికల జర్నలిస్టుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి ఇతర పత్రికలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలి ంగారెడ్డి మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలి స్టులను సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇళ్లపట్టా లకు సంబంధించి జీవో విడుదల చేయాలని నగరంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని మండల విలేకరులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 15న అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహా సభ ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుం దని జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వం తీసుకొని ఎన్నికల్లో పాల్గొనాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు. ఏపిడబ్ల్యూజెయు జిల్లా మహా సభ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా సీనియర్ జర్నల ఇస్ట్ రవి (ఆంధ్రప్రభ) నియమించగా ఈ నెల 15న అనంతపురంలో జరిగే జిల్లా మహాసభకు ఆర్గనైజింగ్ కమిటీని మచ్చా రామలి ంగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. చైర్మన్ రవి (ఆంధ్రప్రభ), ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, కన్వీనర్ విజయరాజు, లోకరాజు (సబ్‌ఎడిటర్), ఎస్ ఎస్. ఖాన్, హను మంత్‌రెడ్డి, మల్లికార్జున, షాకీర్, కేశవ, సాయినాథ్‌రెడ్డి, సాకే జానీ, దాదు, రఘు, రామచంద్ర (గుంతకల్లు), నవకోటి (రాయదుర్గం), నాగరాజు(పామిడి), ఆదినారాయణ, శేఖర్, ఆర్గనైజింగ్ కమిటీ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తిరిగి సభ్యత్వ నమోదు మహాసభ ఘనంగా నిర్వహిం చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కోరారు.

# మళ్లీ డీఆర్‌డీఏ-వెలుగు పీడీ పోస్టు కోసం ఓ డీఎల్‌డీవో ప్రయత్నం?

**ఇటీవల జరిగిన బదిలీల్లో పక్కన జిల్లాకు బదిలీ - అక్కడ పనిచేయడం ఇష్టం లేకపోవడమే కారణం**

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

ఆ డివిజనల్ అభివృద్ధి అధికారి (డిఎల్‌డిఓ) ఇది వరకు డీఆర్‌డీఏ-వెలుగు పీడీ (ఎఫ్‌ఏసీ)గా పనిచేస్తూ గత నెలలో జరిగిన ప్రభుత్వ బదిలీల్లో కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. కానీ తాను సొంత ఉమ్మడి జిల్లాలో కోరుకున్న పోస్టు రాకపోవడంతో ఇది వరకు సొంత జిల్లాలోనేపిడి పనిచేసిన పోస్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ?.అనంతపురం జిల్లాలో గతంలో డీఎల్‌డీవోగా పనిచేసిన ఓ మహిళా అధికారిణి డీఆర్‌డీఏ-వెలుగు పీడీ (ఎఫ్‌ఏసీ)గా పోస్టింగ్ తెప్పించుకున్నారు. ఆ తర్వాత రెగ్యులర్ జెడ్పీ సీఈవో పోస్టింగ్ తెచ్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా కొన్ని రోజులు జెడ్పీ సీఈవో (ఎఫ్‌ఏసీ)గా కొనసాగారు. ఆ తర్వాత కూడా రెగ్యులర్ జెడ్పీ సీఈవో పోస్టు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ డీఎల్‌డీవో చేసిన ప్రయత్నాలను చూసి సాటి డీఎల్‌డీవోలు కూడా ఆ డీఎల్‌డీవోకే జెడ్పీ సీఈవోగా పోస్టింగ్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఒకటున్నర నెల క్రితం జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో ఆ డీఎల్‌డీవోను కడప జిల్లా జెడ్పీ సీఈవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. తాను సొంత జిల్లాలోనే రెగ్యులర్ జెడ్పీ సీఈవోగా పోస్టింగ్ రాకపోవడం ...కడప జిల్లాకు వెళ్లడానికి ఇష్టం లేకపోవడంతో కొన్ని రోజులు రిలీవ్ కాకుండా అలాగే కొనసాగారు. చాలా అయిష్టంతో రిలీవ్ అయ్యి పక్క జిల్లాలో ఇప్పటికీ జాయిన్ అయ్యి కేవలం పది రోజులు మాత్రమే అవుతోంది. దీంతో డీఆర్‌డీఏ-వెలుగు జిల్లా కార్యాలయంలో ఏపీడీ గా పనిచేస్తున్న ఈశ్వరయ్యకు పీడీ (ఎఫ్‌ఏసీ)గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అక్టోబర్ 4న ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ డీఎల్‌డీవో పక్క జిల్లాలో పనిచేయడానికి ఇష్ట ం లేకపోవడం, డీఆర్‌డీఏ-వెలుగుకు రెగ్యులర్ పీడీగా ఎవరు రాకపోవ డంతో ఎలాగైనా సొంత ఉమ్మడి జిల్లాలో పనిచేయాలనే పట్టుదలతో మళ్లీ డీఆర్‌డీఏ-వెలుగు పీడీ పోస్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ కార్యాల యంలోని పలువురు ఉద్యోగులు, పలువురు డీఎల్‌డీవోలు, ఎంపీ డీవోలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పీడీగా పనిచేస్తున్న ఏపీడీది డీఆర్ డీఏ-వెలుగు సొంత శాఖ కావడంతో ఆయనకు అక్కడ అమలవుతున్న అన్ని పథకాలు, కార్యక్రమాలపై బాగా అవగాహన ఉండటంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆ పథకాలు, కార్యక్ర మాలకు విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. అంతేఆ కాకుండా ఈనెల 1న ఫించన్లు పంపిణీలో రాష్ట్రం లోనే జిల్లాను రెండో స్థానంలో ఉంచడం జరి గింది. అంతే కాకుండా ఆయన వచ్చే ఏడాది ఏప్రిల్‌లో పదవీ విరమణ పొంద నున్నారు. అయితే ఈ నేపథ్యంలో డీఆర్‌డీఏ -వెలుగు పీడీ పోస్టు కోసం ఆ డీఎల్ డీవో చేస్తున్న తీవ్ర ప్రయత్నాలు ఫలి స్తాయా? లేక విఫలమవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.


అనంతపురం జిల్లా డీఆర్‌డీఏ-వెలుగు పీడీ కార్యాలయం

## సేవా కార్యక్రమాలకు చేయూతనందిస్తాం

**- శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మురళీధర్**


డాక్టర్ శివ కార్తికరెడ్డికి ఆక్సిజన్ సిలెండర్‌ను అందజేస్తున్న దృశ్యం

పామిడి, నవంబర్ 2 ప్రభాతవార్త

సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూనే సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్న వారికి చేయూతనందిస్తామని శ్రీభోగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మురళీధర్ పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ వైద్యశాలకు శనివారం శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మురళీధర్ రూ.20 వేల విలువ చేసే ఆక్సీజన్ సిలిండర్‌ను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపాదించిన దానిలో కొంత దేవుని సేవ, నిరుపేదలను ఆదుకోవడానికి వినియోగించడంతో పుణ్య ఫలం సిద్ధిస్తుందని తద్వార పరమాత్ముని కృప ఉంటుందన్నారు. నిరుపేదలకు వైద్య సేవలను అందిస్తున్న ప్రభుత్వ వైద్యుల సేవలు అభినందనీయం అన్నారు. ప్రజాప్రయోజనాల కోసం సేవా కార్యక్రమాలను చేపట్టే వారికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని వెల్లడించారు. శ్రీభోగేశ్వరస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మురళీధర్ వైద్యశాలకు ఆక్సిజన్ సిలెండర్‌తోపాటు సామాగ్రిని అందజేసి తన సేవా నిరతిని చాటుకోవడం గర్వించ దగ్గ విషయమని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యాయులు కె.నారాయణమూర్తి, స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## .ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**- జిల్లా వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి**


ఎంపిటిసి సునితమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి


వైసీపీ కార్యకర్త ప్రతాప్‌రెడ్డి ఆరోగ్య విషయం తెలుసుకుంటున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, నవంబర్ 2 ప్రభాతవార్త

పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు వైఎస్ఆర్‌సిపి పార్టీ అం దగా ఉంటుందని జిల్లా వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నిదన వాడ గ్రామంలో కొన్ని నెలల క్రితం ఎంపిటిసి సునితమ్మ భర్త వైఎస్ఆర్‌సిపి నాయకుడు ఎం.రామాంజినేయులు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతుగా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు. అనంతరం అదే గ్రామంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్త ప్రతాప్‌రెడ్డి అనా రోగ్యంతో ఉన్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి నాయకులకు, కార్యకర్తలకు వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రతాప్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయడంలో నిర్లక్ష్యం వద్దు

**సీసీఈ మార్కుల ఎంట్రీ కూడా వంద శాతం పూర్తి చేయండి - సహకరించని ప్రైవేట్ స్కూల్స్‌పై కూడా చర్యలు తీసుకుంటాం - విద్యాశాఖ కడప ఆర్జేడీ శామ్యూల్ హెచ్చరిక**


వెబెక్స్‌లో మాట్లాడుతున్న ఆర్జేడీ కె.శామ్యూల్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవారఏపి రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తే ఎంఈవోలకు చర్యలు తప్పవని, అందుకు సహకరించని ప్రైవేట్ స్కూల్స్ పై కూడా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ఆర్జేడీ కె.శామ్యూల్ హెచ్చరించారు. శనివారం ఆర్జేడీ కె.శామ్యూల్ అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చారు. అపార్ ఐడి జనరేట్, సీసీఈ మార్కులు ఎంట్రీపై ఆర్జేడీ పరిధిలో ఉన్న జిల్లాల్లోని డీఈవోలు, డీవైఈవోలు, ఎంఈవోలు, ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లతో వేర్వేరుగా వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ...అనంతపురం జిల్లాలో 1 నుంచి పదో తరగతి వరకు 3,71,658 మంది విద్యార్థులలో కేవలం 1,35,533 మందికి (36.47 శాతం ) మాత్రమే అపార్ ఐడి జనరేట్ చేశారని, ఇంకా 2,36,125 మంది విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయలేదన్నారు. అందు లో కుందుర్పి మండలంలో 6083 మంది, అనంతపురంలో 57083, డి.హీరేల్‌లో 6439, కూడేరులో 3462, గార్లదిన్నెలో 4948, గుంతకల్లు లో 19,439, శెట్టూరులో 3961, రాయదుర్గంలో 13,539, గుత్తిలో 9801, తాడిపత్రిలో 18,202, కంబదూరులో 4144, ఉరవకొండలో 8975, పామిడిలో 5435, గుమ్మగట్టలో 5019, నార్పలలో 4784, బ్రహ్మ సముద్రంలో 3939, బొమ్మనహాల్‌లో 6775, బుక్కరాయస ముద్రం లో 5484, కళ్యాణదుర్గంలో 9588, రాప్తాడులో 4701, బెళు గుప్పలో 3048, విడపనకల్లులో 4349, యాడికిలో 5035, ఆత్మకూరు లో 2327, శింగనమలలో 3366, కణేకల్లులో 6229, వజ్రకరూరులో 3321, పెద్దవడగూరులో 2773, పుట్లూరులో 1252, యల్లనూరులో 1133, పెద్దపప్పూరులో 1442 మంది విద్యార్థులకు ఇంకా అపార్ ఐడి జనరేట్ చేయలేదన్నారు. ఒకటి, రెండు రోజుల్లో మొత్తం విద్యార్థులందరికీ అపార్ ఐడి జనరేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోలను ఆదేశించారు. అదే విధంగా శని వారం సాయంత్రం లోపు సీసీఈ మార్కుల ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. అపార్ ఐడి జనరేట్ ,మార్కుల ఎంట్రీ చేయడంలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే ఆయా మండల ఎంఈవోలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే పలువురు ఎంఈవోలు అపార్ ఐడి జనరేట్ చేయడానికి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు సహకరించడం లేదని ఆర్జేడీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆర్జేడీ స్పందించి సహక రించని ప్రైవేట్ స్కూల్స్ ను గుర్తించి నోటీసులు జారీ చేయాలని డీవైఈవోలను ఆదేశించారు. అవసరం అయితే ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయ డం, ఫైన్ వేయడం లాంటి చర్యలు తీసుకుంటా మని తెలియజేశారు. అపర్ ఐడీ జనరేట్ చేయడంలో నిర్లక్ష్యం గా సమాధానం ఇచ్చిన రాయదుర్గం ఎంఈవో నాగమణికి షోకాజ్ నోటీసు జారీ చేసి, చార్జెస్ ఫ్రేమ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. ఇవే అంశాలపై కర్నూల్, నంద్యాల, శ్రీసత్యసాయి జిల్లా, కడప, అన్నమయ్య, ఇతర జిల్లాల డీవైఈవోలు, ఎంఈవోలు, ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లతో కూడా వెబెక్స్ నిర్వహించారు.

## ఎస్ఎస్‌బిఎన్‌లో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీశ్రీసాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్(డబ్ల్యూఈసి) తరుపున ఆరోగ్యం, పరిశు భ్రత అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు ఎజి అనిల్‌కుమార్, తన బృందంతో హాజరయ్యారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. ప్రభాకర్‌రాజు అధ్యక్షత వహించగా కళాశాల సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎజి అనిల్‌కు మార్‌మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినీలకు వివరిం చారు. ప్రస్తుతం మనం వాడుతున్న శానిటరీ నాప్కిన్స్ తయారీలో కూడా ప్లాస్టిక్‌ని వినియోగి స్తున్నారని తెలిపారు. తన స్వంత ఖర్చులతో తయారు చేసిన బ్యాంబూ ఫైబర్‌తో తయారు చేసిన శానిటరీ నాప్కిన్స్ సుమారు 200 మంది విద్యార్థినీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూఈసి కన్వీనర్ ఆర్.మాధవి, కోఆర్డినేటర్ డా.శ్రీరద, ఇతర డబ్ల్యూఈసి సభ్యులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన బండారు లీలావతి


బాధితులను పరామర్శిస్తున్న బండారు లీలావతి

.శింగనమల, నవంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని కర్పూరం ఫ్యాక్టరీలో జరిగిన సంఘటనలో తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికులను టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి కిమ్స్ సవేరా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆకస్మిక సంఘటనలో కార్మికులు అస్వస్థతకు గురి కావడం చాలా బాధాకరమని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి నేతలతో కలిసి కార్మికులను పరామర్శించినట్లు బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట టిడిపి నాయకులు పసుపుల హనుమం తరెడ్డి, శ్రీరామిరెడ్డి, జిసి.బాబు, చితంబర దొర, గుర్రం లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## డ్రిప్ పరికరాలు పొలంలో అమర్చు నూతన ఫిట్టర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమం


సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

.ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రం, అనంతపురలో డ్రిప్ పరికరాలు పొలంలో అమర్చు నూతన ఫిట్టర్లకు అవగాహన, శిక్షణ కార్యక్ర మాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా బి.రఘునాథరెడ్డి, జిల్లా స్మూ సేద్య అధికారి మాట్లాడుతూ.. ఫిట్టర్లు ఈ కార్యక్రమంలో చెప్పు విషయాలను శ్రద్ధగా విని అవగాహన ఏర్పారచుకుని ఫిట్టర్లు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం స్థానికి పెంచాలని తె లిపారు. అలాగే ఇప్పటివరకు రైతులు డ్రిప్, స్ప్రింక్లర్లు కోసం రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. కానీ ప్రస్తుతం ప్రాజెక్ట్ అధికారి, అమరావతి, వారి ఆదేశాల మేరకు స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న రైతు స్వంత నమోదు ద్వారా తమకు నచ్చిన కంపెనీ సెలెక్ట్ చేసుకొని రిజిస్ట్రేషన్‌చేసుకోవచ్చు అని తెలిపారు. కావున ఈ విషయాన్ని ప్రతి రైతుకు చేరవేయు బాధ్యత మనందరికీ ఉందని తెలిపారు. ఇందులో భాగంగా దిలీప్‌కుమార్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ మాట్లాడుతూ.. ఎపిఎంఐపి 2003నుంచి ఇప్పటి వరకు సాఫీగా అమలు జరు గుతున్నదని చెబుతూ మైక్రో ఇరిగేషన్ వల్ల నీరు, కరెంటు కూలి ఖర్చు ఆదా అవుతుందన్నారు. రమణారెడ్డి ఆగ్రా నమిస్ట్, నెటాఫిమ్ కంపెనీ వారు మాట్లా డుతూ.. యాసిడ్ ట్రీట్‌మెంట్ గురించి తెలుపుతూ పంట అయిపోయిన తర్వాత హైడ్రో క్లోరిన్ యాసిడ్/హైడ్రోసల్ఫ్యూరిక్ యాసిడ్/నైట్రిక్ యాసిడ్/ఫాస్ఫారిక్ యాసిడ్ మొదలగు ఆమ్లలను ఉపయోగించియాసిడ్ ట్రీట్‌మెంట్ చేసుకోవాలని తెలిపారు. ఎపిడి ఫిరో జ్‌ఖాన్ మాట్లాడుతూ.. వెంచ్యూరీ ఉపయోగించి ఫెర్టిగే షన్, యాసిడ్ ట్రీట్‌మెంట్ వలన పంటలకు, డ్రిప్ పరికరములో తెచ్చు నాణ్యత అండ్ లాభాల గురించి తెలిపారు. అలాగే సిస్టం మేయింటేనెన్స్ గురించి క్షుణ్ణ ంగా వివరించి ఫిట్టర్లకు అవగాహన కల్పించారు. జిల్లా సూక్ష్మ సేద్య అధి కారి బి.రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఎపిఎంఐపి కార్య క్రమ ం ప్రాముఖ్యత గురించి తెలుపుతూ.. జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు 2648 మంది రైతులకుగాను 3144 హెక్టార్లకు శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వ ర్యంలోజిల్లా డ్రిప్/స్ప్రింక్లర్లు పరికరాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు ప్రభుత్వం ఇచ్చిన ఈ సువర్ణావకాశమును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫిట్టర్లకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్ మార్పు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్/సెక్రెటరీ డాక్టర్ మమ్మద్ మస్తాన్ ఆదేశాల మేరకు అనంతపురంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్, ఉర్దూ లైబ్రేరీ, 1వ ఫ్లోర్ రఘువీర టవర్స్, నుంచి అనంతపురంలోని ఓల్డ్ టౌన్‌లో 2వ అంతస్తులో కెఎం.సైఫుల్లా కాంప్లెక్స్, గాంధీ బజార్, అనంతపురంలో అక్టోబర్ 19న మార్చబడిందని ఒక ప్రకటన ద్వారా అసిస్టెంట్‌డైరెక్టర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి తెలియజేశారు. కావున అనంతపురంలో ఉంటున్న మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ మార్పును గమనించగలరని ఇతర సమాచారం కోసం 8328028731, 8328075558లో సంప్రదించాలని కోరారు.

## పులివెందుల జెఎన్‌టియుఏ ప్రిన్సిపాల్‌గా విష్ణువర్ధన్ నియామకం

**- జేఎన్‌టియులో అంతర్గత బదిలీలు**


ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

జేఎన్‌టియుఏ అనుబంధ పులివెందుల ఇంజినీరింగ్ కళా శాల ప్రిన ఇస పాల్‌గా విష్ణువర్ద న్‌ను నియమించారు. జేఎన్‌టి యుఏ పరిధిలో పలు అంతర్గత బదిలీలు చేస్తూ జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌ఆదేశాల మేరకు రిజిస్ట్రార్‌కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా జేఎన్‌టి యుఏ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజినీరి ంగ్ ఆచార్యులుగా పని చేస్తున్న విష్ణువర్ధన్‌ను పులి వెందుల కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. పులివెందుల కళ్శాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగు తున్న అరుణకాంతిని అనంతపురం ఇంజినీరి ంగ్ కళాశాల కు బదిలీ చేశారు. అదే విధంగా పద్మ సువర్ణను స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్ విభాగం నుంచి ఐక్యూఏసీ డైరెక్టర్‌గా నియమి ంచారు. డైరెక్టర్ సాఫ్ట్‌వేర్ డెవల ప్‌మెంట్ విభాగం నుంచి ఈశ్వర్‌రెడ్డిని స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్‌గా నియ మించారు. సురేష్‌బాబును ప్రస్తుతం ఉన్న అడ్మిషన్ డైరెక్టర్ పదవితోపాటు అదనంగా సాఫ్ట్‌వేర్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్గఆ నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## లండన్ బుక్ ఆఫ్ ప్రపంచ రికార్డులో ప్రభంజనం సృష్టించబోతున్న చైతన్య ఆణిముత్యాలు


విద్యార్థులతో కలిసి విజసంకేతం చూపుతున్న కోచ్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా శ్రీ చైతన్య సిబిఎస్ఈ పాఠశాలలోని ప్రైమరీ విద్యా ర్థులు ప్రపంచ రికార్డు సృష్టించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనం తపురం జిల్లాలో అత్యధికంగా మాస్టర్ మైండ్స్ ప్రోగ్రాంలో 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కోఆర్డినేటర్ ద్వా రా ప్రత్యేక శిక్షణ తీసుకు న్నా రు. నవంబర్ 6న మ్యాథమెటిక్స్ 668 ఫార్ములాలను ప్రపంచ రికార్డులో మొదటిసారిగా అనంపతురం జిల్లా శ్రీ చైతన్య పాఠశాల నుంచి పాల్గొనడం సంతోషంగా ఉందని ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులలో మేధాశక్తి పెంపొందించడానికి 2017లో 6 దేశాలు వాటి రాజధానులను, 2021లో రసాయనాలు వాటి శాస్త్రీయ నామాలను, 2023లో నూరు నిమిషాలలో నూరు మ్యాథమేటిక్స్ టేబుల్‌సకు సంబంధించిన ప్రపంచ రికార్డు సాధిం చామని, ఈ సంవత్సరం 668 ఫార్ములాలకు సంబంధించిన ప్రపంచ రికార్డు కోసం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని శ్రీ చైతన్య సిబిఎస్సీ పాఠశాల ప్రైమరీ కోఆర్డినేటర్స్ సౌజన్య, రోజా రాణి తెలిపారు. సంవత్సర కాలం పా టు ఉపాధ్యాయులు అందించిన శిక్షణలో పూర్తి చేసుకుని విద్యార్థులు సిద్దంగా ఉండడం ఆనందకరమని వైస్ ప్రిన్సిపాల్ కరిముల్లా తెలిపారు. శిక్షణను అందించిన అధ్యాపకులకు పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదాలు తె లిపారు.

## 8న జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ సీఈఓ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నాలుగు స్థాయి సంఘ సమావేశాలను మిగిలిన మూడు ఆయా స్థాయి సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్టాండి ంగ్ కమిటీ సమావేశాలకు అన్ని విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ టీచర్ల సీనియారిటీ, వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించండి


సూపరింటెండెంట్ ఆదినారాయణకి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

జరుగుతున్న మున్సిపల్ టీచర్స్ ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా సీనియారిటీ, వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించాలని ఎస్టీ యూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమ ణారెడ్డి, రామాంజినేయులు, జిల్లా విద్యా శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ ఆదినారాయణకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయు అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజినేయులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనం తపురం జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు, అనంతపురం నగరపాలక సంస్థ పని చేయుచున్న ఉపాధ్యాయుల సీనియార్టి జాబితాను విడివిడిగా విడుదల చేశారని, సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను ఉపాధ్యాయులు ఇదివరకే సమర్పించడం జరిగిందని వాటిని పరిశీలించి అందరినీ సీనియార్టి జాబితాల వారివారి అరర్హతల మేరకు పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సభ్యుడు సీనియర్ నాయ కులు అజయ్ కుమార్, సత్యసాయి జిల్లా ఎస్‌టియు నాయకులు సుధా కర్, జిల్లాకార్యదర్శి మల్లికార్జున, నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, సురేష్‌కు మార్, నగర నాయకులు రాజన్న, రమేష్, రామకృష్ణ, మల్లికార్జున, నరసింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం సమావేశం



ఆత్మకూరు నవంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లలితా బాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనురాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లె పండుగ ద్వారా చేపట్టిన పనుల ప్రగతి మొదలగు వాటిపై సమీక్షించారు.స్పెషల్ ఆఫీసర్ లలితా బాయి మాట్లాడుతూ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంలో మండల అభివృద్ధికి 5 కోట్లు రూపాయలు మంజూరైన్నాయన్నారు. ఆ నిధులతో సిమెంట్ రోడ్లు,మురుగు కాలువలు,ఫారం పాండ్లు నిర్మాణం చేపట్టాలని, పండ్లు తోటల పెంపకం పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభమైన్నాయని వాటిని డిసెంబర్ నాటికి తప్పక పూర్తి చేసి సంక్రాంతి నాటికి ప్రారంభోత్సవాలు చేసేలాగా పనులు ముమ్మరంగా చేపాట్టాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనులు తప్పక కూలీలకు నూరు రోజులు కల్పించాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ సుజాత,ఈసీ భాస్కర్,ఉపాధి హామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్**


తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపియం నాయకులు

ఆత్మకూరు, నవంబర్ 2 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలో ఖరీఫ్, రబీలల్లో అతివృష్టి,అనావృష్టి వల్ల మండల వ్యాప్తంగా వివిధ పంటలు సాగుచేసిన రైతాంగం పూర్తిగా నష్టపోవడం జరిగిందిని,కావున ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సిపియం పార్టీ నాయకులు తహశీల్దార్ లక్ష్మినాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో అనంతపురంలోని 31 మండలాలకు గాను కేవలం 7 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడాన్ని సిపియం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.మిగిలిన 24 మండలాలు కూడా కరువు మండలాలుగా ప్రకటించి పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం,వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపియం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు రామయ్య,రాము,సిపియం నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడీసీఏ అండర్-16 స్టేట్ ప్రాబబుల్స్‌కు అనంత రకీడాకారులు ఎంపిక

**- ఏడీసీఏ ఇంఛార్జ్ సెక్రటరీ వి.భీమలింగారెడ్డి**


ఆర్.సాత్విక్


జి.నవదీప్


వరుణ్ సాయి నాయుడు

అనంతపురం క్లాక్ టవర్, వనంబర్ 2,ప్రభాత వార్త: అనం తపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏడీసీఏ అండర్-16 స్టేట్ ప్రాబ బుల్స్ నవంబర్ 3 నుం డి 13 వరకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ లో జరిగే ఏసిఏ అండర్- 16 స్టేట్ ప్రాబబుల్స్ సెలక్షన్ మ్యాచ్‌లకు అనంతపురం అండర్ -16 క్రీడాకారులు ఆర్.సాత్విక్,జీ. నవదీప్,వరుణ్ సాయి నాయుడులు ఎంపిక య్యారు.కె.నరేష్‌ను ఈ మ్యాచ్‌ల్లో డీ టీమ్‌కు కోచ్‌గా నియమిం చారు.అనంతపురంకు చెందిన ఆర్.సాత్విక్ రైట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్ మరియు రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్ ఏసిఏ అండర్-16 ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లలో ఒక సెంచరీ సాధించి 269 పరుగులు చేసి 9 వికెట్లు తీశాడు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో కె.నరేష్ ఏసీఏ క్రికెట్ కోచ్ ఆధ్వర్యంలో నిత్యం ప్రాక్టీస్ చేస్తున్నాడు. అనంతపురంకు చెందని వరుణ్ సాయి నాయుడు రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్ మరియు రైట్ ఆర్మ్ బ్యాటర్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్ లలో 20 వికెట్లు సాధించాడు.టి.వి.పిటిసిలో చంద్రమోహన్‌రెడ్డి కోచ్ వద్ద క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తున్నాడు.బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన జి.నవదీప్ రైట్ ఆర్మ్ మీడియం పేసర్ మరియు రైట్ ఆర్మ్ లోయర్ అర్డర్ బ్యాటర్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లలో 15 తీశాడు.కె,నరెస్ బీసీసీఐ లెవల్ 1 కోచ్ రాష్ట్ర ఎంపిక మ్యాచ్‌లలో జట్టు డీకి కోచ్‌గా ఎంపాకయ్యారు.

వార్త VAARTHA CLASSIFIEDS

PROPERTY

★ Building for sale G 3 floors Total 15 flats 1BHK & 2BHK A KATHA approved by all banks GB Palya Bangalore exp 2.90cr Simha 9036706304

(Ro.No.29531)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారిం చుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# రాష్ట్రం గుంతలు లేని నిర్మాణమే లక్ష్యం.

## రహదారుల మరమ్మత్తు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, నవంబర్ 02 ప్రభాతవార్త:

రాష్ట్రంలో గుతలు లేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నాడని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బళ్ళారి రోడ్డులో ఉన్న బొడ్డరాయి సమీపంలో రహదారుల మరమ్మత్తుల పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు భూమిపూజ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వచ్చే సంక్రాంతి పండుగలోపు గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దాదాపు రూ.300కోట్లతో మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతంగా ఉండే విధంగా రహదారులను మరమ్మత్తు పనులు చేడపు తున్నమన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు చూడబోతున్నారని ఆయన తెలిపారు. రూ.70కోట్ల జాతీయ ప్రాజెక్టులు రాష్ట్రానికి రాబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓ వైపు రైల్వేలు మరోవైపు జాతీయ రహదారులు విస్తృతంగా ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి చెందబోతున్నట్లు ఆయన చెప్పారు. పట్టణంలో అర్ధాంతరంగా ఆగిఉన్న రెండు రైల్వే బ్రిడ్జిలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్వయంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవిని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడికి హామీ ఇచ్చారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్ట లను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేంద్ర రైల్వే శాఖ నిధులు వెచ్చించి పనులు పూరైన అనంతరం భవిష్యత్తులో వెచ్చించిన నిధులను రియంబర్స్‌మెంట్ చేసుకుంటామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, పట్టణాద్యక్షుడు పసుపులేని నాగరాజు, ఎంఆర్ఎఫ్ హను మం తు, సంపత్ కుమారీ, తెదేపా నాయకులు టంకశాల హనుమంతు, పొరా ళ్ల పురుషోత్తం తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మరమ్మత్తు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# గుంతలు పడిన రోడ్లు మరమ్మతులు చేయడం ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, నవంబర్ 02 ప్రభాతవార్త:

తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ నుండి మహమ్మదాబాద్ క్రాస్ వరకు సుమారు 34కిలోమీటరన్ల మేరకు అలాగే చీకటిమాని పల్లి నుండి బొంతలపల్లి వరకు గుంతలు పడిన రోడ్డను మరమ్మతు చేయడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సుమారు ఒక కోటి 12లక్షల రూపాయలతో రోడ్డు పనులను ప్రారంభించిన కదరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2014నుండి 2019వ సంవత్సరం వరకు రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిని చూస్తే ఎంత అధ్వానంగా ఉన్నాయో అర్ధమవుతుందని కనీసం గుంతలలో ఒకతట్టి మట్టి అయినా వేయకుండా ఆ గుంతలలో ద్విచక్ర వాహనాలు ఆటోలు వెళ్లలేక ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కానీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపా లన కొనసాగించాడని, మద్యం వ్యాపారంలోనూ, ఇసుక దందాలోనూ, మైనింగ్‌లోను రాష్ట్రాన్ని దోచేశాడని అటు వంటి పరిస్థితుల నుండి ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్ పెంచి ఇస్తున్నా మని, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏడాదికి మూడు చొప్పున ఈ హామీ లన్నీ తూచా తప్పకుండా తమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాబోవు ఏడా దిన్నర కాలంలో నిరు ద్యోగుల యువతకు ఉపాధి కల్పించే విధంగా వలసలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు తమ స్వార్థం కోసం కాకుండా గ్రామాలలో ఉన్న ప్రజల సమస్యల కోసం అనునిత్యం పోరాడుతూ వారి కష్టసుఖాలలో తోడైయుండి పార్టీని మరింత భలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, మండల యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, సోంపాలెం నాగభూషణ, కొట్టి కుమార్, పిజీ మల్లికార్జున, వాల్మీకి సంఘం అశోక్, ఆర్అండ్‌బి అధికారులు, తనకల్లు మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గుంతలు పడిన రోడ్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

# గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, నవంబర్ 2 ప్రభాతవార్త

గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం కసాపురంన రోడ్డులోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం ముందు ఆర్అండ్‌బి రహదారుల గుంతలు పూడ్చివేత కార్యక్రమంలో ఆయన పాల్గొని భూమిపూజ చేశారు. అనంతరం డిఎల్‌డిఒ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలోనఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారులు గుంతలమ యమై వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గుంతల పూడ్చివేతకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 7 పనులకు గాను 51 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చివేతకు 60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పనులను జనవరి 15లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ శ్రీకాంత్‌చౌదరి, ఆర్ అండ్‌బి ఏఇ లక్ష్మీదేవి, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు, టిడిపి పట్టణాధ్యక్షులు బండారు ఆన ంద్, మాజీ మార్కె ట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు వెంక టేష్, నాయకులు కృషా ్ణరెడ్డి, ఆ వార్డు కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్, బిజెపి నాయకులు బం డారు కృష్ణమూర్తి, వడ్డే రమేష్, హరిహరనాథ్, తది తరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# అర్బన్ నియోజకవర్గంలో గుంతల రహిత ఏపి కార్యక్రమం ప్రారంభం

## - ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో రుద్రంపేటలో గుంతలు పూడ్చి వేత

## - ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, నవంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంతలు పడ్డ రహదారులను పూడ్చేందుకు ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు నిధులు విడుదల చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అర్బన్ నియోజకవర్గ టిడిపినాయకులు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాత్ హోల్ ్స ఫ్రీ ఏపి కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రారంభ మైంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో రుద్రంపేటలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేసే కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రుద్రంపేట టిడిపి నాయకులు ప్రారంభించారు. రుద్రంపేటతోపాటు పలు ప్రాతాల్లో, గుంతలు పడ్డ రహదారులను గుర్తించి, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో పలు రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయి. ఇం దులో రుద్రంపేట రహదారి కూడా ఉంది. దీంతో ఎమ్మెల్యే దగ్గుపాటి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రహదారి కూడా ఉంది. దీంతో ఎమ్మెల్యే దగ్గుపాటి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. గతంలో గుంతలు పడ్డ రోడ్లతో ఎన్నో ఇబ్బందులుఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు స్పందించి రోడ్లు మరమ్మత్తులు చేస్తుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రుద్రంపేట టిడిపి నాయకులు భక్తవ్సతల నాయుడు, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, రుద్రంపేట టిడిపి అధ్య క్షుడు ఎస్ఎం బాషా, కరణం ప్రతాప్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





రోడ్లను మరమ్మత్తు చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# పాట్ హోల్ రహిత రహదారులుగా మరుస్తాం

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,

కొత్తచెరువు, నవంబర్ 02, ప్రభాతవార్త

2025 జనవరి 31 నాటికి జిల్లాలో గుర్తించబడిన, దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను పాట్ హోల్ రహిత రహదారులుగా మారుస్తామని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం కొత్తచెరువుమండల పరిధిలోని తలమర్ల- తిప్పాబట్లపల్లి రోడ్డు పనులను రూ.25 లక్షలతో నిర్మించడానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతలు లేని రోడ్లు అనే ప్రధాన మిషన్‌నుప్రారంభించడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్‌లోని రహదారులన్నీ గుంతలు లేకుండా చూడాలన్న ప్రతిష్టాత్మక లక్ష్యంతో ఈ ప్రచారాన్ని మిషన్‌మోడ్‌లో చేపట్టడం జరిగిందన్నారు. మన జిల్లాకు రూ.6 కోట్లతో పంచాయతీ, ఆర్అండ్‌బి,నేషనల్ హైవే నందు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు గుర్తించి గుంతలు లేని రహ దారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రెండవ విడత రాష్ట్ర వ్యాప్తంగా 600 కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అంధికారంలోకి రాగానే రూ.1.48 కోట్లతో రోడ్ల మరమ్మత్తు కార్యక్రమాన్ని చేపట్టి నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలోముం దదుగువేస్తాం దన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో గుంతలు పడిన రోడ్లకు ఇంత మట్టి కూడా వేయలేని అసమర్థులుగా మిగిలి పోయారన్నారు. 2014లో తాను మంత్రిగా ఉండగా నియోజ కవర్గంలో 71 కొత్త రహదారులను రూ.51 కోట్లతో నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. నియో జకవర్గంలో అభివృద్ధి కార్యక్రమా లతో పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.



రహదారి పనులను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే,మాజీమంత్రి దృశ్యం

# రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త

గత ప్రభుత్వం నిర్వాకంతో రహదారులు గుంతల మారాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మిషన్ పాత్ హోల్స్ (రోడ్లపై గుంతలు పూడ్చే) ఫ్రీ ఏపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మండల కేంద్రం సమీపంలోని పండమేరు వంక వద్ద శనివారం రోడ్డు పూడ్చే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. కనగానపల్లి మండల కేం ద్రంలనుంచి తగరకుంట వెళ్లే రహదారిలో గుంతల్లో వెట్ మిక్స్ వేసి పూడ్చారు. ఒకటి రెండు రోజులు ట్రాఫిక్ తిరిగిన అనంతరం వెట్‌మిక్స్ వేసి ప్రాంతాల్లో తారు రోడ్డు వేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు బాగా ఇబ్బంది పడ్డింది.. గుంతల రోడ్ల వల్లనేనని అన్నారు. రోడ్లపై ఒక గంప మట్టివేసి పూడ్చ మని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తైతే, రాప్తాడులో మాత్రం ఎమ్మెల్యేగా పని చేసిన తోపుదుర్తి ప్రకాష్‌రె డ్డి మంజూరైన రోడ్లను కూడా వేయకుండా అడ్డుకున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులన్నీ గమనించి, ఏపీలో ప్రయా ణికులు పడుతున్న నరకయాతన నుంచి విముక్తి కల్పించేం దుకు మిషన్ పాత్ హోల్స్ ఫ్రీ ఏపికార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనిల్‌కుమార్, తహశీ ల్దారు రమా దేవి, ఆర్ అండ్ బి ఏఈ హారిక, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయ కులు నెట్టెం వెంకటేష్, వేంకు ఒంట సుధాకర్ నాయు డు,పాతపాళ్యం రాజాకృష్ణ, బిల్లే దామోదర్, మాజీ సర్పంచు గురుగు పరమేశ్వప్ప, ఎలక్కుంట్ల అనిత, మం డల స్థా యి అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు గుంతలు పూడ్చే పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసిన ఎమ్మెల్యే, టిటిడి సభ్యుడు ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

హైదరాబాదులోని టివి-5 కార్యాలయానికి వెళ్లి టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడుకు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే రాజు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం హైదరాబాద్‌లో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు ఆఫీసుకు వెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో టిటిడి వ్యవస్థను భ్రష్టు పట్టించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఒక ఉన్నతమైన వ్యక్తి బిఆర్. నాయుడును టిటిడి ఛైర్మన్ పదవి ఇవ్వడం గౌరవప్రదంగా ఉందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తెలిపారు. గత ప్రభుత్వంలో టిటిడిలో జరిగిన తప్పిదాలను సరిచేసి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా టిటిడి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును శాలువా కప్పి ఘనంగా సన్మానించిన టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

# సభ్యత్వ నమోదులో నెంబర్ I స్థానంలో నిలపాలి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని 100% పూర్తి చేసి రాష్ట్రంలోనే నెంబర్1 స్థానంలో నిలిపేలా బూత్ స్థాయి ఇన్‌చార్జ్‌లు కృషి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ టిడిపి క్లస్టర్, బూత్ గ్రామ స్థాయి ఇన్‌చార్జ్‌లతో టిడిపి సభ్యత్వంపై ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేవలం రూ.100ల సభ్యత్వంతో కార్యకర్తలకు ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎవరైతే సభ్యత్వ నమోదుచేసుకుంటారో భవిష్యత్తులో అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధికంగా 65 లక్షల మంది కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగేదశం పార్టీ అని, పార్టీకి కార్యకర్తలు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. కార్యకర్తల కుటుంబాలకు, పిల్లలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబులు ప్రేత్యక చొరవతో కార్యకర్తల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ముఖ్యనాయకులు, క్లస్టర్ బూత్,గ్రామ కమిటీ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# కార్తీకమాసంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు

## - ఏపిఎస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుమంత్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ నవంబర్ 2 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని భక్తుల కోరిక మేరకు శ్రీశైలం, మహా నంది, పొలతల, లేపాక్షి, అరుణాచలం, ఓంకారం, త్రిలింగం, బుగ్గ యాగంటి తదితర పుణ్యక్షేత్రాలకు ప్రత్యేకంగా 300 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపిఎస్ఆర్టీసి రీజినల్ మేనజర్ సుమంత్ ఆదోని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం నుండి శ్రీశైలం, త్రిలింగ, మహానంది, ఓంకారం, బుగ్గ యాగంటికి, గుంతకల్లు, కళ్యాణదుర్గంన, రాయదుర్గం, తాడిపత్రి, ఉరవ కొండ డిపోల నుండి ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 50 మందికి కలసి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈ ప్రత్యేక బస్సుల సమాచారం కొరకు అనంతపురం డిపో మేనేజర్ ఫోన్ నెంబర్ 9959225853, 7382286432, గుత్తి డిపో మేనేజర్ 9959225856, 7569469342, గుంతకల్లు డిపో మేనేజర్ 9959225855, 7382871477, కళ్యాణదుర్గం డిపో మేనేజర్ 9959225862, 7382863760, రాయదుర్గం డిపో మేనేజర్ 9959225863, తాడిపత్రి డిపో మేనేజర్ 9959225861, అనంతపురం సబ్‌స్టేషన్ 9959665866, 7382860053కు ఫోన్లు చేసి రిజర్వేషన్ చేసుకోవాలని ఆయన తెలియచేశారు.



ఆర్ఎం సుమంత్ ఆదోని

# .రైఫిల్‌షూటింగ్‌లో సత్తా చాటిన అనంతపురం విద్యార్థులు

## - అభినందించిన డిఇఓ ప్రసాద్‌బాబు



విద్యార్థులను అభినందిస్తున్న డిఇఓ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

రాజమండ్రిలో జరిగినటువంటి 68వ స్కూల్‌గేమ్స్ రైఫిల్ షూటింగ్ కాంపిటీషన్ విభాగంలో అనంతపురం విద్యార్థులు వారి ప్రతిభ కనబర్చి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ తెచ్చుకున్నట్లు ఇందులో అండర్-14 గర్ల్ ్స పిస్టల్ విభాగంలో ధాత్రి శివాని, ఓపెన్ సైట్ రైఫిల్ బాయ్స్ విభాగంలో ధీక్షన్ సాయి 3వ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్, అండర్ 17 గర్ల్ ్స విభాగంలో గురు ప్రవల్లిక, అండర్-19 గర్ల్ ్స విభాగంలో మల్లికార్జున అండర్-19 బాయ్స్‌లో అఖిల్ బ్రాంజ్ సాధించి డిసెంబర్ 24 భోపాల్ జరగబోయే నేషనల్ కాంపిటీషన్‌కు ఎంపిక అయినట్లు కోచ్ శ్రీకాంత్ తెలిపారు. వీరు ఈరోజు మన అనంపతురం డిఈఓ ప్రసాద్‌బాబు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సుగుణమ్మ, వేణుగోపాల్ వీరిని అభినందించారు. ధాత్రి శివానీ (అండర -14 పిస్టల్) బ్రాంజ్ తీక్షన్‌సాయి(అండర్-14 ఓపెన్ సైట్ రైఫిల్) బ్రాంజ్ గురు ప్రవల్లిక (అండర్-17 రైఫిల్) మల్లికాభాయ్ (అండర్-19 రైఫిల్), అఖిల్ (అండర్-19 రైఫిల్).

# .డ్రగ్ డెలివరీ పరిశోధనలో పిహెచ్‌డి సాధించిన జి.ఉజ్వల

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన జి.ఉజ్వల పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీ పొందినందుకు హర్షం వ్యక్తమవుతోంది. డా.కె.అనిల్ మార్గదర్శకత్వంలో తన పరిశోధన పూర్తి చేసిన ఆమె పరిశోధన ప్రాజెక్టు ఫ్యాబ్రికేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలీమర్ మ్యాట్రిసెస్ లోడెడ్ విత్ మెటల్ నానోపార్టికల్స్ ఫర్ డ్రగ్ డెలివరీ అప్లికేషన్స్ అనే అంశంపై ఉంది. ఈ ప్రాజెక్టులో ఆమె మెటల్ నానో కణాలను పాలిమర్ మెట్రిక్‌లో లోడ్ చేసి, వాటి తయారీ, లక్షణాలను విశ్లేషించారు. ఈ విధానంతో ఔషధం శరీరంలో ఎంత సమర్థవంతంగా విడుదలవుతుందో పరీక్షించేందుకు ఉపయోగపడే ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన ఫార్మాస్యూటికల్ రంగంలో ద్రవ్య రూప ఔషధాల సరఫరాకు సహకారమిచ్చే అవకాశముంది.

# టిటిడి నూతన ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



టిటిడి ఛైర్మన్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన బిఆర్.నాయుడును ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాటుసారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారులు దాడులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం వేపచెర్ల ఎగువతాండాలో నాటుసారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి సిద్ధంగా వున్న 240 లీటర్ల బెల్లంఊ టను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నాటుసారా తయారీదారులను కనుగొనేందుకు విచారణ సాగుతోందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ కృష్ణారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శివ, విజయభాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో అనంతపురం, రాప్తాడు, ఆత్మకూరు, కూడేరు మండలాల్లో ఎక్కడైనా నాటుసారా తయారు చేసినా రవాణా చేసినా అమ్మినా తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారిపై పిడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా నాటుసారా తయారీ జరుగుతున్నా, విక్రయిస్తున్నా 9440902552కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



బెల్లంఊటను స్వాధీనం చేసుకున్న దృశ్యం

# పంచాయతీల్లో పారిశుద్ధ్య తనిఖీలు చేసిన డిపిఒ నాగరాజు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త

విధుల పట్ల అలసత్వం చేస్తే ఆయా మండలాల కార్యదర్శు లకు నోటీసులు ఇస్తామని శనివారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు తమ కార్యాలయంలో తెలియచేశారు. కూడేరు సి.రమా దేవి, కమ్మూరు మండల కార్యదర్శి పి.హరినాథ్ విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నాం'ని అకస్మాత్తుగా తనిఖీ చేసి షోకాజు నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక శానిటేషన్‌లో అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ విధుల్లో నిర్లక్ష్యం చేయకూడదని పంచాయతీని ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు. అలాగే డిఎల్‌పిఒలు, పంచాయతీ విస్తీర్ణ అధికారులు నిత్యం ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పర్యవేక్షణ చేసి పంచాయతీ పరిశుభ్రతతో పాటు తాగునీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై వుందని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేసినా ఉపేక్షించేదిలేదని ఆయన పేర్కొన్నారు.

# మట్టి తంబూర ఎడారిలో ఒయాసిస్ లాంటిది

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

మట్టికి ప్రజ్ఞల ప్రాణం వస్తే మనిషవుతాడు మనిషికి టివి తడిగా తడిమితే అద్భుత అక్షరాలౌతాడు..!ఆ అక్షరాలను స్వరాల తీగలుగా అల్లి హృదయ కుహరంలో నిశ్శబ్దంగా ఉన్న మానవుణ్ణి తంబూరాగా చేసి ఆ కొన నుంచి ఈ కొనదాకా సరళంగా బిగదీసి కవిత్వాన్ని ఆలపిస్తాడు మల్లెల గుభా ళింపుల రసకవి నరసింహమూర్తి..! సూర్యున్ని పేటాగా చుట్టుకొని దీక్షగా నడి సొచ్చే రైతు పాదాల కోసం పొలం ఎదురు చూస్తుంది. అతని నడకే ఒక నది..! అతని కదలికే నది ప్రవాహం..!!.. అని మనిషి శ్రమతత్వాన్ని పరిశ్రమించాల్సిన సత్యాన్ని చెప్పిన తీరు కళాత్మక కవిత్వానికి పరాకాష్ట..!! కమ్మని కవిత్వాన్ని ప్రచురించే పత్రికల కనుమరుగైన వేళ అక్షరాల పంక్తులు కవిత్వం ముసుగేసుకొని పరుసల జరిపే సమయంలో ఈ మట్టితంబురా ఎడారిలో ఒయాసిస్ వంటిది. అద్భుతమైన 57 కవితలు ఉ న్న దీని వెల రూ.200 మ ఆత్రమే కావలసిన వారు 778019729లో సంప్రదించగలరు.



మట్టి తంబూర ఎడారిలో ఒయాసిస్

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 2 ప్రభాతవార్త

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వైబిపిటిఎ ప్రసాద్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో విద్యార్థులకు విజిలెన్స్ ఎస్‌పి శ్రావణ్ నాగభూషణం విజిలెన్స్ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జమాల్‌బాష, సిఐ, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ లక్ష్మీరంగయ్య, పొలిటికల్ సైన్స్ హెడ్మాస్టర్, కామర్స్‌వింగ్ హెడ్ ధనలక్ష్మి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.